www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 24 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'ఆడుదాం.. ఆంధ్రా' ఆటలకు సర్వం సిద్ధం..!

ప్రజాశక్తి-నెల్లూరు :ఆడుదాం-ఆంధ్ర ఆటల పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. శనివారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఆడుదాం.. ఆంధ్ర ముందస్తు వేడుకల్లో కమిషనర్ పాల్గొన్నారు. తొలుత స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన సెల్ఫీ బూత్ ను ప్రారంభించి సెల్ఫీ దిగారు. అనంతరం విద్యార్థులతో కలిసి కమిషనర్, అధికారులు యోగాసనాలు చేశారు. ఈనెల 26 నుంచి ఆడుదాం.. ఆంధ్ర క్రీడలు ప్రారం భమవు తాయ న్నారు. డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిఇఒ గంగాభవాని, క్రీడల నిర్వహణ అధికారి యతిరాజ్, యోగా గురువులు స్వప్న, ప్రసూన, ప్రసన్న కుమార్, రమణయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న జెసి కూర్మనాథ్

అంగన్‌వాడీల సమ్మెపై

ప్రభుత్వం మొండి వైఖరి

నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీల సమ్మె పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం దారుణమని సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్క రించాలని చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరింది. శిబిరంలో అంగన్‌వాడీలు చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఎం నగర కమిటీ 12వ రోజు జరుగుతున్న ధర్నా శిబిరం వద్దకు చేరుకుని తమ మద్దతుని ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు 12 రోజుల నుండి విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహిస్తూ ఉంటే వైసిపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. నియంతల వ్యవహరించిన అనేక ప్రభుత్వాలు చరిత్ర కాలగర్భంలో కలిసిపోయాయని మొండి వైఖరి విడనాడి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి మహిళలు తమ పోరాటంలో తప్పక విజయం సాధిస్తారని, మహిళల పోరాటంలో సిపిఎం శ్రేణులు ప్రత్యక్షంగా 26వ తేదీ నుండి పాల్గొంటారని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ,షేక్ మస్తాన్ బి,కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, రషీద్, మూలం ప్రసాద్,చంగయ్య, చిరంజీవి, అత్తిమూరు శ్రీని వాసులు,అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి, నారాయణ, ఫయాజ్, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

12వ రోజు కొనసాగిన ఆందోళనలు

ఉలవపాడు : అంగన్‌వాడీ నిరవధిక సమ్మెలో భాగంగా 12వ రోజు ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద ఆందోళన జరిగింది. శనివారం అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆటా, పాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎపి అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఐసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించ చకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం పట్టుదలకు పోకుండా వెంటనే సమ్మెను పరిష్కరించాలన్నారు. సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శిజీవీబీ కుమార్ మాట్లాడారు. ఏ.పీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఐసీడీఎస్ ఉలవపాడు ప్రాజెక్ట నాయకులు కత్తి.బుజ్జమ్మ, యం. పద్మ,సి.హెచ్.పద్మజ, పి. ప్రసన్న,డి.రమాదేవి, అమీరున్నిసా,పి.రమణ,జే. పద్మ శ్రీ,కె.సుగుణ పంతగాని.ధనలక్ష్మి,చెవూరి కోటేశ్వరి, ప్రజానాట్యమండలి నాయకులు పాలకీర్తి నాగేశ్వరరావు ఉన్నారు.

దీక్షా శిబిరంలో ముక్కోటి పండుగ

అంగన్‌వాడీలు ముక్కోటి పండగ సందర్భంగా దీక్షా శిబిరంలో ముక్కోటి పండగ జరిపారు. రాజేశ్వరి గారు రామతున్నిసా సరస్వతి గారు ప్రభావతి గారు మస్తానమ్మ రాధా గారు అనురాగ

కందుకూరులో..

అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

పొదలకూరు : అంగన్‌వాడీల సమ్మె 12వ రోజుకు చేరింది. వెంకటాచలం ఐసిడిఎస్ ఆఫీసు దగ్గర శనివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.అంగన్‌వాడీలు కోలాటం ఆడి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉమా స్వర్ణలత, కామాక్షమ్మ సంపూర్ణమ్మ పద్మ పుష్పవేణి మోక్షలక్ష్మి ఇందిరా మొదలగు వారు పాల్గొన్నారు . అలాగే సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు,సిఐటియు మండల కార్యదర్శి జి ఇరగాలయ్య మనుబోలు సిఐటియు నాయకులు ఆదిశేషయ్య ప్రజాసంఘాల నాయకులు ఓడూరు వెంకటకష్ణయ్య తుమ్మతాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మద్దతు

కందుకూరు :అంగన్‌వాడీల న్యాయ మైన సమస్యలు పరిష్కరించాలని యుట ీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మద్దతుగా శనివారం పలువరు యుటిఎఫ్ నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు .ప్రాజెక్టు నాయకులు ప్రభావతి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేశారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి మురళీకష్ణ మాట్లాడారు. సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ ,ఉలవపాడు మండల సిఐటియు నాయకులు జీవి కుమార్ , వివి పాలెం సిఐటియు మండల అధ్యక్షులు చెన్నకేశవులు పాల్గొన్నారు.

పొదలకూరులో...

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-నెల్లూరు : లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అని, వాటిని చేసినవారిపై చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య హెచ్చరించారు. శనివారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు అమలుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.స్కానింగ్ కేంద్రాల డాక్టర్లు, రేడియాలజిస్టులు, పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు కమిటీ సభ్యులు , స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు పెంచలయ్య మాట్లాడుతూ ఈ యాక్టు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు తమ కేంద్రాలను చట్టపరిధిలోనే నిర్వహిం చుకోవాలన్నారు. డిప్యూటి డెమో కనకరత్నం, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టరు దయాకర్, డాక్టరుబ్రిజిత, డాక్టర్ నవీన్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎన్‌జిఒ ప్రతినిధులు ఐ.శ్రీనివాసరావు ఉన్నారు.

జనవరి 21న

'యుఇఇయు' కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో జనవరి 21వ తేదీన నిర్వహించనున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి విద్యుత్ సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులను పరిగణంలోనికి తీసు కోకపోవడం అన్యాయమన్నారు. వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా జాయిన్ అయిన షిఫ్ట్ ఆపరేటర్లకు పాత వారి లాగానే వేతనం చెల్లించాలని విభజించడం సరికాదని పేర్కొన్నారు పీస్ రేట్ కార్మికులుగా ఉన్న మేటర్ రీడర్లు బిల్ కలెక్టర్లు అభద్రతాభావంతో పనిచేస్తున్నారని ఫీస్ రేట్లు రద్దుచేసి కనీస వేతనం ఇవ్వాలన్నారు. విద్యుత్ శాఖలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా అధ్యక్షులుగా గోగుల మహేష్ ను ఎన్నిక చేశారు. ఈ ఆహ్వాన సంఘం సమావేశంలో యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి వి వి ప్రసాద్, కె.అజయ్ కుమార్, యునైటెడ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుమన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు శివప్రసాద్,హజరత్తయ్య, రామయ్య ఉన్నారు.

ఆహ్వాన సంఘం : ఆహ్వాన సంఘం ఛైర్మన్‌గా శ్రీమన్నారాయణ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (రిటైర్డ్), కార్యదర్శిగా వి సుమన్, కోశాధికారిగా టివివి ప్రసాద్ ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఎవి నాగేశ్వరరావు

నిరవధిక సమ్మెను విజయవంతం చేద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు : సమాన పనికి సమాన వేతనం, మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ డిసెంబర్ 26వ తేదీ నుంచి జరుగు నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ. రూరల్ ప్రాంతంలోని 20, 21 26, 28 ,29 ,32 ,37 డివిజన్లో మున్సిపల్ మస్టర్ కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు దేశ మూర్తి, సుజాతమ్మ, రూరల్ కమిటీ సభ్యులు భారతి, ఆదిలక్ష్మి, యానెస్ట్, కొండలరావు, అబ్దుల్లా మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కంది పంట పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని జి మేకపాడు గ్రామంలోనీ రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి వి రాము శనివారం తనిఖీ చేశారు.ఎంపిఇఒ రోసిరెడ్డి కి రబీ సీజన్లో వేసిన వరి, కంది, పొగాకు, మిరప పంటలను ఇ పంట నమోదు నమోదు చేయాలని ,రైతులకు అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని సూచించారు. అనంతరం కంది పంటను పరిశీలించారు.

వైసిపి ప్రభుత్వ నమ్మకద్రోహం

కార్మికులను పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-నెల్లూరు : మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయకుండా వైసిపి ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ విమర్శించింది. శనివారం కార్పొరేషన్ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేసే వాల్వాపరేటర్లు, పంపుఆపరేటర్లు, ఫిట్టర్ కూలీలు, వర్క్ ఇన్స్పెక్టర్స్‌తో నగరంలోని స్వతంత్ర పార్కులో నిరసన ధర్నా నిర్వహించారు. ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేది నుంచి మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కొర్కెల పరిష్కారం కోసం తమ విధులను బహిష్కరించి సమ్మె బాట పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ సమ్మెబాట పడుతున్నారన్నారు.

ప్రస్తుత సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలోనూ, , ఎన్నికల ప్రచార సమయంలోనూఐ అనేక హామీలిచ్చారన్నారు. ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. దీంతో విధిలేని స్థితిలో కార్మికులు సమ్మె బాట పడుతున్నారన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి అశోక్, మంచినీటి సరఫరా విభాగం నాయకులు ఎం.శ్రీనివాసులు, బాలు, క్రిష్ణా, మారుతి, మునిమోహన్‌బాబు, సురేంద్ర, లోకేష్ ఉన్నారు.

రెడ్‌క్రాస్‌లో టైపింగ్ పరీక్షలు

నెల్లూరు :తలసేమియా చిన్నారులకు శాశ్వత పరిష్కారం కోసం ఒక్కొక్కరికి సుమారు రూ.25 లక్షలు ఖర్చు అయ్యే బోన్ మ్యారో ట్రాన్సప్లాంటేషన్ కు రాష్ట్రం నలు మూలల నుంచి వచ్చిన తలసేమియా చిన్నారులకు శనివారం నగరంలోని రెడ్‌క్రాస్ ఏర్పాటు చేసిన శిబిరంలో హెల్‌ఎల్‌ఎ టైపింగ్ టెస్ట్ నిర్వహించినట్లు ఎంఎల్‌సి, రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతు రూ.25 వేలు ఖర్చయ్యే ఈ పరీక్షలు రెడ్‌క్రాస్ ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు దాకారపు రవి ప్రకాష్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, గుణపాటి ప్రసాద్ రెడ్డి, చామర్తి జనార్ధన్ రాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరి రెడ్డి, తలసేమియా అడ్వైజర్ డాక్టర్ హరిత, కన్వీనర్ డాక్టరు సీత ఉన్నారు.

ఎంఎల్‌ఎ 'మానుగుంట'కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ గా నియామకం పొందేందుకు సహకరించిన ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డికి యరమాల నాగభూషణం శనివారం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి .నాయకులు అయ్యన్న, ముప్పవరపు కిశోర్, జి.మనోహర్, నరసయ్య, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన 'తూమాటి'

ప్రజాశక్తి-కందుకూరు : కడప జిల్లా పర్యటనలోఉన్న సిఎం వైఎజ్ జగన్మోహన్‌రెడ్డిని ఎంఎల్‌సి తూమాటి మాధవ రావు కలిశారు. బద్వేల్ లోని రిమ్స్ ప్రాంగణంలో డాక్టర్ వైఎస్‌ఆర్ క్యాన్సర్ కేర్ బ్లాకుల ప్రారంభోత్సవ కార్యక్రమంతోపాటు, ఇతర కార్యక్రమంలో సిఎం వెంట ఎంఎల్‌సి తూమాటి మాధవరావు పాల్గొన్నారు.

ఆటలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి శ్రీనివాసులు, నరసింహారావు పాఠశాల ఉపాధ్యాయులు పి ప్రసాద్, చిత్తారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కలువాయి : ఈనెల 26 నుంచి జరిగే ఆడుదాం.. ఆంధ్ర ఆటలకు సంబంధించి కలువాయి లో ర్యాలీ నిర్వహించారు. కలువాయి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలువాయి జడ్పిటిసి బి. అనిల్ కుమార్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు పరిహారం చెల్లించాలి : టిడిపి

పొదలకూరు : మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ జమీర్ భాష డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ వీర వసంత రావుకి వినతిపత్రం అందజేశారు. కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి అక్కెం సుధాకర్ రెడ్డి, బక్కయ్య నాయుడు,ఆదాల సుగుణమ్మ ఉన్నారు.

క్రిస్మస్ కానుక ఏదీ..!

కందుకూరు :వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి సిఎం అయిన దగ్గర నుండి క్రిస్మస్ కానుక రద్దుచేసి క్రైస్తవులను క్రిస్మస్ పండుగ రోజు పస్తులు ఉండేలా చేశాడని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులు ఎవరు కూడా క్రిస్మస్ పండుగ రోజు పస్తులు ఉండకూడదనే సహృదయంతో క్రిస్మస్ కానుక ఏర్పాటు చేసి వారి జీవితాలలో సంతోషాన్ని నింపారని మోషే గుర్తుచేశారు.

వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి - ఉలవపాడు ఉలవపాడు లో జీవీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన వాణిజ్య శాస్త్ర విభాగం ఆధిపతులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుధారాణి, కస్టమర్ క్లబ్ కన్వీనర్ వాణిజ్య శాస్త్రం విభాగం ఇంచార్జ్ హరిత, అర్థశాస్త్ర విభాగం అధిపతి ఏ బాబురావు మాట్లాడారు. అధ్యాపక, ఆధ్యాపకకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఆదరించండి : శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు అర్బన్ : 36వ డివిజన్‌లోని మాధవయ్య ఫర్నిచర్ షాపు నుండి ప్రారంభమైన రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే - ఒంటరిగా కార్యక్రమం 18వ రోజుకు చేరింది.ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి తాను పోటీచేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

కొనసాగుతున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యాశాఖకు చెందిన సమగ్ర శిక్ష ప్రాజెక్టుకు చెందిన కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేటంత వరకు సమ్మె కొనసాగిస్తామంటూ ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కమిటీ పేర్కొంది. శనివారం నగరంలోని డిఇఒ కార్యాలయం ఎదుట వారు చేస్తున్న సమ్మె నాలులో రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు , ఎస్-ఎస్ఎ జెఏసి చైర్మన్ ఎ.వి.నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యారంగంలో ప్రతి కార్యక్రమం క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విజయవంతం చేయడంలో ఎస్ఎస్ఎ ఉద్యోగులందరు కీలకపాత్ర వహిస్తారన్నారు. అటువంటి ఉద్యోగులను ప్రభుత్వం పక్కన పెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఈ పోరాటానికి ఉందన్నారు. న్యాయమైన సమస్యను ప్రభుత్వం నెరవేర్చే అంతవరకు నిరవదిక సమ్మెను విడనాడే ప్రసక్తే లేదన్నారు. ఈ నేపథ్యంలో తమ కార్యాలయ తలుపులు తీసేది లేదని స్పష్టం చేశారు. తక్షణం సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ నాయకులు చలపతి, శ్రీనివాసులు, తెలుగునాడు టీచర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు పెంచలయ్య, శేషయ్య సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

మాలకొండ ఆలయ అభివృద్ధికి కృషి : మానుగుంట

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ఆలయానికి వచ్చే భక్తులకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయం అని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో కోటి నాలుగు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అద్దూ తయారీ భవనం , కొండపైన టాయిలెట్ బ్లాక్ ను శనివారం ఎంఎల్‌ఎ మహేందర్రెడ్డి ప్రారంభించారు అనంతరం ఎంఎల్‌ఎ విలేకర్లతో మాట్లాడారు. మహాలక్ష్మి అమ్మవారి పునర్నిర్మాణానికి రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రకతి సౌందర్యం దెబ్బతినకుండా అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అనేక దశాబ్దాలుగా మెట్లు మార్గంలో భక్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిపెట్టుకుని మెట్లు ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కే బి శ్రీనివాసరావు ,ఆలయ సిబ్బంది, జడ్పిటిసి ఇంటూరి భారతి, మండల వైసిపి అధ్యక్షులు పరిటాల వీరస్వామి, డేగ వెంకటేశ్వర్లు, బొచ్చు మాల్యాద్రి, వైసిపి సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు అనుములు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

యువగళం ముగింపు సభ విజయవంతం

నెల్లూరు అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం ముగింపు సభ చరిత్రలో నిలిచిపోయేలా జరిగిందని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. యువగళం పాదయాత్ర ముగింపు సభలో పాల్గొని జయప్రదం చేసిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్లపనేని రాజా నాయుడు, టీడీపీ నాయకులు తాటి వెంకటేశ్వర రావు, క్లస్టర్ ఇంఛార్జులు సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, మన్నెం పెంచల్ నాయుడు, కనుపర్తి గంగాధర్, అల్లాబక్షు, టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, రాచూరు జానకి రామయ్య, యనమల శేషు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు

గుడ్లూరు : గుడ్లూరు లో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో దోమల నివారణ మందు శనివారం పిచికారి చేశారు. గుడ్లూరు మెయిన్ బజారు, బీసీ కాలనీ, రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారి చేశారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-నెల్లూరు : ఫిబ్రవరి మాసంలో ఎపి ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరి ఎ.సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక ఈ నెల 26వ తేదిన ఏసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం ముందుకు రావాలి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :నెల్లూరు నగరంలోని జిపిఆర్ కళ్యాణమండపంలో సిబిఎన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సింహపురి స్త్రీ శక్తి కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రజలు రాష్ట్రం భవిత కోసం ముందుకు రావడం సంతోషమన్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణ రెడ్డి, నారాయణ సతీమణి రమ, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, మాజీ మేయర్ భాను శ్రీ, ఉన్నారు.

అబ్దుల్ అజీజ్ పరామర్శ

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్: కావలిలో వైసిపి నేత చేతిలో హత్యాయత్నానికి గురైన బి సూరిశెట్టి సురేష్ కుటుంబ సభ్యులు సుధాకర్, శ్రీనివాసులు, పవన్, సుస్మిత నెల్లూరు నారాయణ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని నెల్లూరు పార్లమెంట్ టిడిలసి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి మలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు :నేడు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సబ్ కందుకూరు కలెక్టర్ ఆఫీస్ ప్రక్కన బజార్ నందు పాత కండక్టర్ స్థానం లో కొత్త కండక్టర్ మారుస్తున్న నేపథ్యంలో సరఫరా నిలుపు దల చేస్తున్నట్లు టౌన్ ఎఇ టివి నరసింహం తెలిపారు. కలెక్టర్ ఆఫీస్, కోటరెడ్డి నగర్ లోని కొంత భాగము, లింగయ్య నాయుడు ఇంటి ప్రాంతంలో సరఫరా ఉండదని తెలిపారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

పొదలకూరు : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు, సభ్యులు, ఉభయకర్తలు,భక్తులు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. నేత్రపర్వంగా గ్రామోత్సవం జరిగింది.

డ్రాగన్ ఫ్రూట్ తోట సందర్శన

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు పట్టణం లోని మోడరన్ స్కూల్ విద్యార్థులు చుట్టుగుంట గ్రామంలో క్షేత్రదర్శిని లో భాగంగా నల్లూరి ప్రసాద్ పెంచుతున్న డ్రాగన్ ఫలం తోటను శనివారం సందర్శించారు. తోటలు సాగులో మెళుకువలు రైతు తెలిపారు. విద్య తో పాటు అన్ని రంగాలలో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో తమ పాఠశాల క్షేత్ర సందర్శన కార్యక్రమం చేపట్టిందన్లి కరస్పాండెంట్ నల్లూరి కష్ణమూర్తి తెలిపారు. గ్రామ రైతు కంద్రా వెంకటేశ్వర్లు ను పాఠశాల అధ్యాపకులు మాలకొండారెడ్డి, సౌమ్య విద్యార్థులతో కలిసి సన్మానించారు.

'ప్రకాశం' కంప్యూటర్ అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం కళాశాలలో కంప్యూటర్ డిపార్ట్‌మెంట్‌లో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న పోకూరి శ్రీనివాసరావు నాగార్జున విశ్వ విద్యాలయం నుంచి పి.హెచ్.డి పట్టాను పొందారని కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు. శ్రీనివాస రావు 'ఆప్టిమల్ ఫీచర్ ఎంపిక కోసం ప్రకృతి ప్రేరేపిత అల్గారిథమ్‌లను ఉపయోగించి లోతైన అభ్యాస వ్యూహాల ద్వారా ఇంప్రూవ్డ్ ఇంట్రూ షన్ డిటెక్షన్ సిస్టమ్' అనే శీర్షికతో కంప్యూటర్స్ విభాగంలో తన పరిశోధనలను చేపట్టారు. తన పి.హెచ్.డి నీ విజయవంతంగా పూర్తి చేయడానికి తన గైడ్ విట్ ప్రొఫెసర్ డి.నాగరాజు ,ప్రకాశం కళాశాల మేనేజ్మెంట్ అందించిన సహాయ సహకారాలు ఎనలేనివని శ్రీనివాస్ రావు తెలిపారు.శ్రీనివాసరావు కృషిని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందించారు. ఇంకా శ్రీనివాసరావును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ కె సుబ్బారెడ్డి, డాక్టర్ కె.వి.ఎస్.ఆర్, మాలకొండ రాయుడు, ఎన్. మాధవ, అధ్యాపకులు శ్రీనివాసరావును అభినందించారు.

పోకూరి శ్రీనివాసరావు

పేదలకు దుప్పట్లు పంపిణీ

కందుకూరు :ముక్కోటి ఏకాదశి సందర్భంగా జనార్ధన స్వామి గుడి ముందు పేదలకు 1973-74 సంవత్సరం కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సౌజన్యంతో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలయ ఈ ఓ బైరాగి చౌదరి,చైర్మన్ రావులకొల్లు, బ్రహ్మానందం, పోలీస్ శాఖ కి చెందిన ఏడ్వార్డ్,పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ముందస్తు క్రిస్మస్ సంబరాలు

తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు షేక్. అ హ్మద్ బాషా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అహ్మద్ బాషా మాట్లాడారు. పాఠశాల కమీటీ ఛైర్మన్ ఆర్. స్వాతి, ఉపాధ్యాయులు ఎం. ము రళి, కె. వసంత లక్ష్మి, బి.క ష్ణవేణి ఉన్నారు.

పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. పాఠశాల కరెస్పాండెంట్ కామాక్షి మాట్లా డుతూ క్రిస్మస్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. అమరావతి కిడ్స్ ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడారు.

నెల్లూరు అర్బన్ : బుజ బుజ నెల్లూరులోని శేష ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు కోలాహలంగా జరిగాయి. శశికళా మేడమ్‌ను, క్రిస్మస్ సంబరాలు చేయించిన మేరీ మేడంను కరస్పాండెంట్ సత్కరించారు. ఏసుక్రీస్తు శాంతిస్వరూపుడని కొనియాడారు.

కందుకూరు : బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, నరేంద్రబాబు, డీన్ రామారావు ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్ పాల్గొన్నారు.

కందుకూరులో..

నెల్లూరు :ఎపి క్రిస్టియన్ మైనారిటీస్ ఆర్థిక సంస్థ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఎస్‌సి, ఎస్‌టిలపై హింస

ప్రజాశక్తి-కావలి : జగనన్న పాలనలో దళిత, గిరిజనులను హింసించడమే కాకుండా దళితులపైనే ఎస్.సి., ఎస్.టి. కేసులు పెట్టి ఉన్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్టు క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. క్రిస్టియన్లు బి.సి.(సి)ల కింద ఉన్నారని దళితులపైనే అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత జగనన్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1226 కేసులు ఎస్.సి., ఎస్.టి.ల మీదనే కౌంటర్ కేసులు పెట్టి ఉన్నారని, భూమి తగాదాలు, దళితులకు జరిగిన అన్యాయాలపైన పోలీసు స్టేషన్‌కు వెళ్లిన వెంటనే వైసిపి నాయకులు పిలిపించి దళితులపైనే ఐ.పి.సి. 307 సెక్షన్ కింద కేసులు పెట్టించారని తెలిపారు. దళితులు పెట్టిన కేసులపై దోషులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి, పంపారని తెలిపారు. దళితులను మాత్రం జైలుకు పంపించారని, కౌంటర్ కేసులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం హింసిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మాత్రం 16 కేసులు ఎత్తివేశామని చెబుతున్నారని, ఆ 16 కేసులు కూడా సాక్ష్యాలు లేనందున ఛార్జ్‌షీట్‌లో వేస్తే తాము ఎత్తివేశామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆ విధంగా 70-80మంది దళితులను ఊచకోత కోసి హత్య చేసింది జగనన్న పాలనలోనే అని కొన్ని కేసుల్లో ఇప్పటికీ ఛార్జిషీటు వేయలేదని వైసిపి నాయకులైతే వారిని కేసుల నుంచి తప్పిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో దళితులను ప్రలోభాలు చేస్తూ, తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముక్కు మోహనరావు, చౌటూరి విజయకుమార్ పాల్గొన్నారు.

29వరకు న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-కావలి : కావలి న్యాయవాదులు శనివారం బార్ అసోసియేషన్ హాలులో సమావేశమై, ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ, జి.ఒ. నెంబర్ 512ను రద్దు చేయాలని, విధులను 29వ తేదీ వరకు బహిష్కరణ చేయాలని నిర్ణయించామన్నారు. అలాగే ముందస్తు క్రిస్మస్ పండుగ సందర్భంగా అసోసియేషన్ హాలులో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.జయప్రకాష్, సీనియర్ న్యాయవాదులు శేషు ప్రసాద్, వై.వెంకటేశ్వర్లు, జి.రాధాకృష్ణ ప్రసాద్, కన్నెడి, జగన్‌మోహన్‌రావు, మల్లికార్జున, ప్రసన్న కుమార్, సాయిప్రసాద్, కె.సురేంద్ర రెడ్డి, సి.హెచ్.రమేష్, బి.ఎస్.మూర్తి, అభిషేక్, రమణారెడ్డి, వి.వరప్రసాద్, యువ న్యాయవాదులు పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీల్లో 'శ్రీ చైతన్య' సత్తా..

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థాయిలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన టెన్నిస్ పోటీలలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.కార్తీక విజయం సాధించింది. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకిరామ్, ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేస్తామని తెలిపి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎం.రవికాంత్ (ప్రిన్సిపాల్ (నాక్), బోధన సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాల్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉదయగిరి : చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి జె.అంజయ్య పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి మండలం గండిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, సివిల్ జడ్జి పాల్గొని మాట్లాడుతూ పోక్సో యాక్ట్ ఆవశ్యకత విద్యాహక్కు, మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై తీసుకునే శిక్షలాంటివాటిపై చర్చించి, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్పన, హెచ్ఎం వెంకటేశ్వర్లు, అడ్వకేట్లు రామారావు, షఫీ, సుధాకర్, నాగార్జున, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రియాజ్, గ్రామపెద్దలు వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

29లోపు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లను ఉదయగిరి ఉప ఖజానా కార్యాలయానికి అందించాలని అకౌంట్స్ అధికారి ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు బొమ్మదేవర శ్రీహరి కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఉప ఖజానా పరిధిలో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ యాన్యువల్ లైఫ్ సర్టిఫికెట్ జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 29వ తేదీ లోపు కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉప ఖజానా పరిధిలోని ప్రతీ విశ్రాంత ఉద్యోగి ఉపయోగించుకోవాలన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ మండలం గోపవరంలో నిర్మించిన సెంచరీ ప్లై ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శనివారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కొంతసేపు ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం గురించి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలివాసులు సుయపాకుల పవన్ కుమార్, వైష్ణవి కుమార్తె నాగ మీనాక్షి జన్మదిన వేడుకలను భువని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రంలో పిల్లలకు రూ.5 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో నాగ మీనాక్షి నాయనమ్మ, బోగోలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, రవికుమార్, శర్మ, ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు, భువని, ఆదరణ కేంద్రంలోని సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-అనంతసాగరం : అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీలు శనివారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుజాత, జిల్లా కార్యదర్శి రెహనాబేగం అంగన్‌వాడీలకు పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దయ జాలీ లేదని, తామేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, కనీస వేతనం ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. బాలింతలకు, గర్భిణులకు, చంటి పిల్లలకు ఎంతో సేవచేస్తున్న అంగన్‌వాడీలు తల్లులను ఇలా రోడ్లపై నిలబెట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలుకారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, సుబ్బమ్మ, నూర్జహాన్, వసుంధర, భాగ్యమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం అంగన్‌వాడీ వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు జగన్ ప్రభుత్వంపై పేరడీ సాంగ్స్ ఆలపిస్తూ ప్రభుత్వ విధానాన్ని అద్దం పట్టారు. అంగన్‌వాడీలు ఆలపించిన పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలతో కలిసి ప్రభుత్వ విధానాలపై నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు తీరేంత వరకు ఈ ఉద్యమం ఆగదన్నారు. న్యాయమైన డిమాండ్లైన వాటిని తీర్చకుండా ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌ను చిన్నచూపు చూస్తుందన్నారు. కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి బర్త్ డే యార్డులకి ఖర్చు చేస్తారు గానీ అంగన్‌వాడీ వర్కర్స్ వేతనాలు మాత్రం పెంచరని దుయ్యబట్టారు. అంగన్‌వాడి వర్కర్స్ డిమాండ్స్ తీర్చకపోతే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, కోనేటి శివకుమార్, అంగన్‌వాడీ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడులో అంగన్‌వాడీల భిక్షాటన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం 12వ రోజు సమ్మెను నిర్వహించారు. వారికి మద్దతుగా సిఐటియు మండల అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మట్టి హరినారాయణ ఉన్నారు. అందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పనులు నిమిత్తం అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వారి దగ్గర భిక్షం అడిగి తమ నిరసన ప్రభుత్వానికి తెలియజేశారు. అదేవిధంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద కూడా భిక్షాటన చేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి హరినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ వేతనాలు పెంచడానికి బడ్జెట్ లేదనే ప్రభుత్వం రిషికొండలో ముఖ్యమంత్రి గెస్ట్‌హౌస్ నిర్మాణం కోసం వందల కోట్లు ఎక్కడినుండి తెచ్చి ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలిలో మౌన ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీ టీచర్లు వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కావలి పట్టణంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద నుండి నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకొని మౌన ప్రదర్శనగా బయల్దేరి ఉదయగిరి రోడ్డు సెంటరు కోర్టు బిపిఎస్ సెంటరు మీదుగా ఆర్‌టిసి, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన కొనసాగింది. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత 12రోజుల నుండి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉలుకూపలుకు లేకుండా ఉందని ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారి న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో 26వ తేదీ నుండి ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వ్యకాసం నాయకులు తుమ్మల వెంకయ్య, సిఐటియు నాయకులు నరహరి, వై.కృష్ణమోహన్, అంగన్‌వాడీ వర్కర్లు విజయలత, కె.సుభాషిణి, టీవీ శేషమ్మ, బివి రమణమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెహనాబేగం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు వివిధ రూపాలలో ఆందోళన కొనసాగిస్తున్నారు. తమన్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు ఇవ్వాల్సిందేనని, జిల్లా అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రెహనాబేగం పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి మద్దతుగా జిల్లా అంగన్‌వాడీ అధ్యక్ష కార్యదర్శులు రెహనా బేగం, సుజాతమ్మ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఇచ్చే రూ.11,500 జీతంతో కుటుంబాన్ని పోషించుకోలేక అవస్థలు ఎదుర్కొంటున్నారని, వారు అడిగిన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చకపోగా సచివాలయం సిబ్బందితో అంగన్‌వాడీ తాళాలు పగలగొట్టి విధులు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇకనైనా వారు స్పందించి అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ముందుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.రాధమ్మ, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పూలమాలలేసి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్లు కామేశ్వరీ, జమీల, విజయలక్ష్మి, విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, శ్రీదేవి, రూతమ్మ, వెంకట రమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు జిల్లా రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య, ఎంపిటిసి కాకు విజయ మద్దతు తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం 12వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అంగన్‌వాడీలపై దౌర్జన్యం భయభ్రాంతులకు గురి చేయడం జగన్ ప్రభుత్వానికి సరికాదని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు మరిచి ఒత్తిళ్లు తేవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా తాళాలు పగలగొట్టిన వారిని అరెస్టు చేయాలన్నారు. జరిగే పార్లమెంటు సమావేశంలో అంగన్‌వాడీల సమస్యలు చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. అనంతరం కార్యాలయం ఎదుట రోడ్డును దిగ్బంధం చేసి తమ సమ్మె నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు రమాదేవి, ఆవాజ్ కమిటీ నాయకులు నాయబ్, సిఐటియు నాయకులు కోడె రమణయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రేమాభిమానులకు చిహ్నం క్రైస్తవం అని, క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. శనివారం రవితేజ కళ్యాణ మండపంలో ఎంఎల్ఎ ఆధ్వర్యంలో ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తన బాల్యం ఊటిలోని గుడ్ షెప్పర్డ్ పాఠశాలలో జరగడం వల్ల ఈ కార్యక్రమం తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసిందని వివరించారు. నియోజకవర్గంలో అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్యాబోధన, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. కొంతమంది వ్యక్తులు పదిసార్లు చెప్పి అసత్యాన్ని సత్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ అసత్యాలను ఎవరూ విశ్వసించవద్దని తెలియజేశారు. ఏ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసిందో ప్రజలందరూ తెలుసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం మత పెద్దలు, పాస్టర్లతో కలిసి ఆయన కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి క్రైస్తవ సోదరులు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ వారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు ఆలపించిన భక్తిగీతాలు అందరిని అలరించాయి. డాక్టర్ కలివెల ఎలీషాకుమార్, రెవరెండ్ ఎమ్‌డీ ప్రకాశం, ఫాదర్ జోసెఫ్, కాకి శ్రీనివాసులు, జాన్ ప్రదీప్, బాల సుందరం, పొదిలి పుల్లయ్య, నరసింహులు, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ సిహెచ్ ఆదిశేషయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

'నలంద'లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక గాయత్రీ నగర్ నలంద స్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ రెవరెండ్ అద్భుత కుమార్, విచ్చేశారు నలంద పాఠశాలల చైర్మన్ ఎమ్‌డి మజహర్, డైరెక్టర్ ఎంమ్‌డి వసీం మాట్లాడుతూ క్రిష్టమస్ పండుగ గొప్పతనాన్ని గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎమ్‌డి. వసీం, ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని టీచర్ల వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు, ఎఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు మండలాల యుటిఎఫ్ శాఖల ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎంఎల్ఎకు విన్నవించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, అలా చెల్లించని కారణంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు బ్యాంకు లోన్లు మొదలైన వాయిదాలు సకాలంలో చెల్లించలేక పెనాల్టీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలపై జరిగిన 2023 ఆగస్టు 24న జరిగిన ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ మీటింగ్‌లో పిఆర్‌సి, దాని ముందు డిఎ అరియర్లు జనవరి 2024 నుండి 12 వాయిదాలలో చెల్లిస్తామని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఇప్పటివరకు అవి చెల్లించలేదని తెలియజేశారు. పిఎఫ్, ఎపిజిఎల్ఐలు సరెండర్ లీవులు నెలనెలా క్రమం తప్పకుండా చెల్లిస్తామని చెప్పి నాలుగు నెలలు గడిచినప్పటికీ బకాయిలు చెల్లించలేదని తెలియజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన సుమారు రూ.11,462 కోట్ల బకాయిలను విడుదల చేసి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఎంఎల్ఎ హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శివప్రసాద్, ఆత్మకూరు, ఎఎస్‌పేట, మర్రిపాడు, అనంతసాగరం, మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేస్తున్న టీచర్లు

డిజిటల్ విద్యకు సిఎం ప్రోత్సాహం

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడే విధంగా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దుతున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజులు కొనియాడారు. శనివారం మండలంలో పర్యటించిన వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో 62వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌ను 45 వేల స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని ఉద్దేశంతో నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేశారన్నారు. అయితే ట్యాబ్‌ల పంపిణీపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిన్నారుల హృదయాల్లో నిలిచిపోతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి రావాలని వారు కోరారు. విద్యా కానుక ద్వారా నాణ్యమైన విద్య వస్తువులు పంపిణీ చేయడమే కాకుండా జగనన్న గోరుముద్ద ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. వారి వెంట వైసిపి యూత్ నాయకుడు పాలగిరి కృష్ణంరాజు తదితరులున్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మాట్లాడుతున్న చెంచబాబుయాదవ్

లోకేష్ పాదయాత్రకు అపూర్వ ఆదరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

కుప్పం నుంచి విశాఖపట్నం వరకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపునకు ప్రజల అపూర్వ ఆదరణ దీవెనలు వెల్లువెత్తాయని టిడిపి ఆర్గనైజిక్ సెక్రెటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా పోలిపల్లిలో లోకేష్ పాదయాత్రకు కుప్పం నుంచి విశాఖపట్నం వరకు ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించిన విజయవంతంగా సాగిందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కలయికతో రాష్ట్రంలో 160 స్థానాలలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ బహిరంగ సభకు 5లక్షల మంది ప్రజలు హాజరు కావడం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతకు నిదర్శనం రాష్ట్రంలో రాబోయేది టిడిపి, జనసేన ప్రభంజనమని ఆశాభావం వ్యక్తం చేశారు.

'భారత్ సంకల్పయాత్ర'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం బిట్రగుంట గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ప్రహ్లర్య అధికారి బంగారురాజు, ఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, మండల స్థాయి అధికారులు, ఎంపిపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు ప్రజామద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీ కార్యకర్తలకు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాటపట్టారు. అందులో భాగంగా జిల్లాలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ఒక వైపు ప్రజల నుంచి మద్దతు లభిస్తుంటే మరో వైపు రాజకీయ పార్టీలైన టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీలు సైతం నిరవదిక సమ్మె శిబిరాలకు చేరుకొని తమ సంఘీభావం తెలియజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో జిల్లా అధికారులు జిల్లా వ్యాప్తంగా మూసివేసి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి నోటి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను తొలగించేందుకు గడ్డపారలు తీసుకొని రావడం, తాళాలను పగలగొట్టే క్రమంలో తలుపులు విరిగిపోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో అంగన్‌వాడీ కేంద్రాల యజమానులు పోలీసు కేసులు నమోదు చేయాలని స్టేషన్ల ఎదుట ఆందోళనలు దిగారు. మరి కొన్ని చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల తలుపులకు ఉన్న తాళాలలను తొలగించేందుకు వచ్చిన సచివాలయ సిబ్బందిని లబ్ధిదారుల వచ్చి అడ్డుకున్నారు. దాంతో సచివాలయ సిబ్బంది పోలీసుల సహాయం తీసుకొని తిరిగి ప్రయత్నం చేయగా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టేందుకు తాము అంగీకరించేది లేదంటూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పోలీసులు సైతం మౌనం వహించారు. ఇదిలా ఉంటే విద్యాశాఖలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టులో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బంది సైతం తమకు వైసిపి పాదయాత్రలు చేసే సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ నిరవదిక సమ్మెకు దిగారు. ఆశాలు సైతం ప్రభుత్వం రకరకాల యాప్‌ల పేరుతో మానసికంగా వేదింపులకు గురిచేస్తుందని, కనీస వేతనం అమలు చేయాలని, రాజకీయ వేదింపులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ రెండు రోజుల పాటు నిరవధిక నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ చర్యలల్లో పాల్గొన్న ఆశాలకు నోటీసులు అందజేసే ప్రయత్నం ప్రభుత్వం చేసింది. ఈ ప్రయత్నంపై ఆశా యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు పలు మార్లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని తాము సైతం నిరదిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు మున్సిపల్ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్మికులు సైతం ఈ నెల 26వ తేది నుంచి నిరవదిక సమ్మెలోకి వెళ్తున్నారు. జిల్లాలో ప్రజా వ్యవస్థ పూర్తిగా అస్థవ్యస్థంగా మారిపోయింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలన్నింటినీ అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

వీక్షణం

నలుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి

ముసునూరు ఆటో నగర్ సూరిశెట్టి సురేష్, హత్య, మరో నలుగురిపై శుక్రవారం జరిగిన దాడి కేసులో నిందితులు పుల్లా సుబ్బారెడ్డి, చలంచర్ల విజయకుమార్ రెడ్డి, పుల్లా అనూష, చల్లంచర్ల సౌందర్యలను 24గంటల లోపే కావలి రూరల్ సి.ఐ. రాజేష్, అతని సిబ్బంది అరెస్ట్ చేశారని కావలి డి.ఎస్.పి. వెంకటరమణ వెల్లడించారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలీసుల కథనం ప్రకారం.. హతుడు సురేష్ భార్య, ఫిర్యాది, సూరిశెట్టి వాణి, ఆమె ఇంటి చుట్టుపక్కలవారు నిందితుడు పుల్లా సుబ్బారెడ్డి వద్ద చీటీలు వేసినట్లు, సుబ్బారెడ్డి ఫిర్యాది వద్ద రూ.11లక్షలు డబ్బులు కూడా తీసుకొన్నట్లు తెలిపారు. ఆమెతోపాటు మరికొంతమంది వద్దకూడా అప్పులు తీసుకుని, ఎవరికి డబ్బులు తిరిగి ఇవ్వకుండా తిరుగుతున్నాడని తెలిపారు. ఒక సంవత్సరం కిందట ముసునూరు ఆటో నగర్‌లోని సుబ్బారెడ్డి ఇంటిని కంచర్ల లక్ష్మి ప్రసన్న కొనుక్కుని, సదరు ఇంటిని ఫిర్యాది వాణికి రూ.24, 10,000లకు అమ్మినట్లు తెలిపారు. ఆ ఇంటిలో బాడుగకు ఉంటున్న నాగబ్రహ్మాచారి ఏ అనిల్‌ను ఒక నెల క్రితం ఇల్లు ఖాళీ చేయించి, అందులో ఫిర్యాది వాళ్ళ కాపురం ఉంటున్నారన్నారు. వారం రోజుల క్రితం సుబ్బారెడ్డి, అతని భార్య అనూషలు ఆమె ఇంటి వద్దకు వచ్చి, మీరు ఉంటున్న ఇంటిని తాము లక్ష్మి ప్రసన్నకు అమ్మలేదు, మీరు ఆ ఇల్లు కొన్నా చెల్లదు.. ఖాళీ చేస్తే, తాము దాన్ని అమ్మి, అందరికీ అప్పు కడతామని, లేదంటే తమ బంధువు విజయకుమార్ ఏ విజయారెడ్డితో చంపిస్తామని బెదిరించారన్నారు. అదేక్రమంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఒక పథకం ప్రకారం వాళ్లను చంపేందుకే నిందితులు వాణితో గొడవ పడుతుండగా, అదే సమయంలో మోటార్ బైక్ పై అక్కడికి వచ్చిన హతుడు సురేష్‌ను చంపండిరా వీడిని అంటూ సుబ్బారెడ్డి, సురేష్ మీదకు కలబడ్డాడని తెలిపారు. విజయ్‌కుమార్ తన చేతిలో ఉన్న కత్తితో దాడి చేసి, విచక్షణా రహితంగా పొడవగా, సురేష్ రక్త గాయాలతో అక్కడికక్కడే కింద పడిపోయినట్లు, అడ్డు వెళ్లిన అతని కుమార్తె సుష్మను, నాగిశెట్టి శ్రీనివాసులును, అతని కుమారుడు నాగిశెట్టి పవన్‌ను, అతని మేనమామ మామిడాల సుధాకర్లపై గూడా విజయారెడ్డి కత్తితో పొడిచి, గాయపరచి, ఆది చూసి అడ్డుకోబోయిన వాణిని, ఆమె అల్లుడు రవితేజను, లక్ష్మి ప్రసన్నను, ఆమె భర్త సుబ్బనాచారిని, ఇంకా మరికొంత మందిని కూడా విజయారెడ్డి పోడవబోయాడన్నారు. గాయపడిన సురేష్‌ను కావలి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకునిపోగా అప్పటికే అతను చనిపోయినట్లు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా చెక్క పిడిగల ఒక కోడి కత్తిని నేర స్థలంలో స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఇంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన రూరల్ సిఐ ఎం.రాజేష్, ఎస్ఐ సుమన్‌ను, వారి సిబ్బందిని ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి అభినందించారని డి.ఎస్.పి. తెలియజేశారు.

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి వెంకటరమణ

ప్రజలకు మంచి జరగాలి : బీద

ప్రజాశక్తి-బిట్రగుంట : వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలందరికీ మంచి జరగాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా శనివారం బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి దర్శించుకుని వారు మాట్లాడుతూ ముక్కోటి సందర్భంగా ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నామని తెలిపారు, ఆయనతోపాటు వైసిపి మండల కన్వీనర్ వీరరఘు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులున్నారు.

ఆలయంలో ఎంపి బీద, ఎంఎల్ఎ రామిరెడ్డి

26వ తేదీ నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-ఉదయగిరి

డిసెంబర్ 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జెడ్‌పి సిఇఒ చిరంజీవి పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయం నుండి ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి హైస్కూల్ గ్రౌండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రాలో 15 సంవత్సరాల దాటిన ప్రతిఒక్కరూ అర్హులు అని అన్నారు. సచివాలయాల పరిధిలో ఐదు ఆటల పోటీలు నిర్వహించబడతాయని సచివాలయ పరిధిలో క్రీడలలో విజేతలైన వారే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులన్నారు. అనంతరం క్రీడాకారులతో 2కె రన్ నిర్వహించారు. స్థానిక గవర్నమెంట్ హైస్కూల్, మేకపాటి డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి ఆటల పోటీలను నిర్వహించారు. జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు షేక్ గాజులతాజుద్దీన్, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గాజుల షర్ఫుద్దీన్, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒ తోట శ్రీనివాసులు, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్థాని, ఉపసర్పంచ్ మూర్తుజా, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరాజు, ఇఒపిఆర్‌డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, సామ్రాజ్యం, గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసి మట్ల శాంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిలలోని జెడ్‌పి పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని శనివారం సోమశిల, ఉప్పలపాడు సచివాలయాల నోడల్ అధికారి, ఎంఇఒ బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు క్రికెట్ ఆటను ఆడారు. విద్యార్థులతో ఆడుదాం ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. సచివాలయాలకు టీములు ఏర్పాటు చేసి టీమ్ షెడ్యూల్‌ను తయారు చేసి డిసెంబర్ 26వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శులు పుల్లయ్య, నరేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆడుదాం ఆంధ్రా మన అందరి ఇంట పథకంపై అవగాహనా ర్యాలీని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కావలి ఆర్‌డిఒ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ట్రంక్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీ అగ్రభాగాన ఎంఎల్ఎ రామిరెడ్డి, ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్, తహశీల్దారు మాధవ రెడ్డి, కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, పలు పాఠశాలల పిఇటిలు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ భారీర్యాలీ చేపట్టారు. అనతరం ఎంపిపి దర్శిగుంట శశిరేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం 26వ తేదీ నుంచి రామకృష్ణ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. అనంతరం అల్లూరు మండలంలోని గ్రామవార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్స్, ప్రజలు బాగస్వామ్యులై మొదటి బహుమతి అల్లూరు మండలానికి తేవాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వి.జ్యోతి, సచివాలయం-2 సెక్రటరీ పెనుగొండయ్య, వెల్ఫేర్ మణికంత, వలంటీర్స్ వికాస్, ముప్వ గంగిరెడ్డి, కాలేజీ సిబ్బంది, పాల్గొన్నారు.